తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
26 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 81
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# మహిళలపై నేరాలకు కఠిన శిక్షలు

- చట్టాలను మరింత పటిష్టపరుస్తాం
- దానిలో స్త్రీలది పెద్ద పాత్ర
- ప్రధాని నరేంద్రమోడీ

**తరంగాలు-ముంబయి**

మహిళలపై నేరాలకు కఠినమైన శిక్షలు విధించేలా చట్టాలను మరింత పటిష్టపరుస్తామని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆదివారం ఉత్తర మహారాష్ట్రలోని జల్గావ్‌లో నిర్వహించిన లఖ్‌పతి దీదీ (సంపన్న అక్కలు) ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. మహిళల కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గత ప్రభుత్వాలు చేసిన దానికంటే గత పదేండ్లలో తమ ప్రభుత్వం ఎక్కువ చేసిందని మోడీ -మిగతా 2 లో




## హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్
- రుణమాఫీ చేయలేక కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**- హైదరాబాద్**

హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రతీకార రాజకీయాలకు తెర లేపిందని విమర్శించారు. "కాంగ్రెస్ కండువా కప్పుకోండి.. లేకుంటే ఇబ్బంది పెడతాం అన్నట్టు వ్యవహరిస్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు పెడుతున్నారు. పటాన్ చెరువు -మిగతా 2 లో



## కృష్ణుడి మార్గంలో నడుద్దాం

-: గవర్నర్

**హైదరాబాద్**

శ్రీకృష్ణ భగవానుడు చూపిన ధర్మమార్గంలో నడుద్దామని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సౌభ్రాతృత్వం, సామరస్యం వర్ధిల్లాలని భగవానుడిని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు




# కబ్జా చేస్తే ఎవర్నీ ఉపేక్షించం

- వెనక్కి తగ్గం
- చెరువులు కబ్జా చేస్తే అంతే సంగతులు
- చెరువులోకి వెళ్లాల్సిన నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయి
- ఎన్ని వత్తిళ్లు వచ్చినా కూల్చేస్తాం
- భవిష్యత్ తరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**హైదరాబాద్**

చెరువుల్ని కబ్జాచేసి నిర్మాణాలు చేపడితే ఎవర్నీ ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆ అక్రమ కట్టడాల్లో ప్రభుత్వాలను శాసించే వ్యక్తులు ఉన్నారని తెలుసనీ, అయినా తాను వారి ఒత్తిళ్లను పట్టించుకోబోనన్నారు. వరదల నుంచి -మిగతా 2 లో






## మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

- సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో స్త్రీలు ముందడుగు వేయాలి
- అన్నిరంగాల్లోనూ సగానికంటే ఎక్కువే.. అయినా వివక్షే
- ఇంటి నుంచే వారిని గౌరవించడం మొదలుపెట్టాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఏఐఎఫ్ఈఏ ఆధ్వర్యంలో 'మహిళా సాధికారత-లింగ సమానత్వం'పై సదస్సు

**తరంగాలు-హైదరాబాద్**

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లోనూ సగానికంటే ఎక్కువే మహిళలు పనిచేస్తున్నప్పటికీ వారిపై నేటికీ వివక్ష కొనసాగటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించే సంస్కారాన్ని పిల్లలకు ప్రతి ఇంట్లోనూ నేర్పించాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ (ఏఐఎఫ్ఈఏ), -మిగతా 2 లో



## సంజయ్ కు పాలిగ్రాఫ్ టెస్ట్

- మరో ముగ్గురికి కూడా..
- మాజీ ప్రిన్సిపాల్ ఇంట్లో సిబిఐ సోదాలు

**కొల్‌కతా :** కొల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కళాశాల సెమినార్ హాలులో 31 ఏండ్ల ట్రైనీ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రారుకు పాలిగ్రాఫ్ టెస్ట్ (అబద్ధాలను తెలుసుకునే పరీక్ష) ఆదివారం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైలుకు చేరుకున్న అధికారుల బృందం లై డిటెక్టర్ టెస్ట్ -మిగతా 2 లో

# కులగణనపై రాహుల్ ఫోకస్



- 90 శాతం ప్రజలకు ప్రయోజనకరం
- రాజ్యాంగ రక్షణకు అది అవసరం
- ప్రజలందరికీ సంపద పంపిణీ జరగాలి
- రిజర్వేషన్లపై పరిమితి సరికాదు

**తరంగాలు-లక్నో**

రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కులగణన చేపట్టాల్సిన అవసరం ఉన్నదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. కులగణన తన లక్ష్యమని, అందుకోసం రాజకీయ మూల్యాన్ని చెల్లించేందుకు సైతం సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో శనివారం జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో ఆయన ప్రసంగిస్తూ కులగణన ద్వారా దేశ జనాభాలో 90 శాతం మందికి దక్కాల్సిన ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. జనాభాలో అత్యధికులు ఈ ప్రయోజనాలు -మిగతా 2 లో



## హైడ్రా లెక్క ఇది

- 43.94 ఎకరాల భూమి స్వాధీనం
- 18 ప్రాంతాల్లో 166 కట్టడాలు కూల్చివేత
- పురోగతిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రంగనాథ్

**-హైదరాబాద్**

హైడ్రా అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కు స్థలాలను కబ్జా చేసిన వారిపై కన్నెర్ర చేస్తూ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు మరింత వేగం పెంచింది. జూన్ 27 నుంచి ఆగస్టు 24 వరకు తన కార్యాచరణ అమలుపై ఆదివారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. నెల రోజులుగా నగర వ్యాప్తంగా పలు ఆక్రమణ స్థలాల్ని కబ్జాసురుల చెర నుంచి విడిపిస్తున్న హైడ్రా -మిగతా 2 లో

## టీడీపీ కమిటీలు రద్దు



- త్వరలో కొత్త అధ్యక్షుడి నియామకం
- ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు చేయాలి
- ప్రతినెలలో రెండు సార్లు వస్తా
- పార్టీ నేతలతో చంద్రబాబు వెల్లడి

**హైదరాబాద్**

తెలంగాణ తెలుగుదేశం పార్టీపై ఏపీ సీఎం చంద్రబాబునాయుడు దృష్టి సారించారు. అందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టుభవన్‌లో టీటీడీపీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి టీడీపీ శ్రేణులు, అభిమానులు ఎన్టీఆర్ భవన్‌కు భారీగా తరలివచ్చారు. సమావేశంలో తాజా రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీతోపాటు అన్ని స్థాయిల్లోని -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# కబ్జా చేస్తే ఎవర్నీ ఉపేక్షించం

(మొదటి తరువాయి)

ప్రజల్ని శాశ్వతంగా రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు ప్రముఖ ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో గొలుసుకట్టు చెరువులు నిర్మించారని గుర్తుచేశారు. వాటిని అక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో చెరువుల్లోకి వెళ్లాల్సిన నీళ్లు రోడ్లపైకి వచ్చి, హైదరాబాద్ వంటి పట్టణాల్లో జనజీవనం అస్తవ్యస్తం అవుతున్నదని వివరించారు. కండ్ల ముందు చెరువులు అన్యాక్రాంతమవుతుంటే, చూస్తూ ఊరుకుంటే ఇక తాను ప్రజాప్రతినిధిగా ఉండి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. ఇటీవల బెంగుళూరు, చెన్నై, వాయనాడ్ వంటి ప్రాంతాల్లో వరదలు వచ్చినప్పుడు ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయో కండ్లారా చూశామనీ, అలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రానీయబోనని స్పష్టం చేశారు. హైదరాబాద్ హెరిటేజ్ సిటీ మాత్రమే కాదనీ, లేక్ సిటీ కూడా అని చెప్పారు. ఇటీవల వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు గండిపేట, ఉస్మాన్‌సాగర్ జలాశయాల నుంచి హైదరాబాద్‌కు తాగునీరు అందించామనీ, అలాంటి చెరువుల్ని ఆక్రమించి ఫామ్‌హౌజ్‌లు, ఫంక్షన్‌హాళ్లు కట్టి, వాటి డ్రెయినేజీ పైపుల్ని గండిపేట వంటి చెరువుల్లో కలిపితే, చూస్తూ ఎలా ఊరుకుంటామని ప్రశ్నించారు. ఆ చెరువుల్లో నీళు నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్న విషయం మర్చిపోతే ఎలాగని అడిగారు. అందుకే హైడ్రాను ఏర్పాటు చేశామన్నారు. తెలిసీ, తెలియక కొన్నిసార్లు తప్పిదాలు జరుగుతాయనీ, వాటిని సవరించుకోవాలే తప్ప, సమర్థించుకోవడం సరికాదన్నారు. తాను చేస్తున్న ఈ యుద్ధానికి భగవద్గీతే స్ఫూర్తి అని చెప్పారు. ధర్మం కోసం యుద్ధం చేయాల్సిందేనని శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పాడనీ, తాను కూడా అలాంటి యుద్ధమే చేస్తున్నానన్నారు. నార్సింగి, కోకాపేటలో గ్లోబల్ హరేకృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హెరిటేజ్ టవర్ నిర్మాణ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మెకానికల్ లైఫ్, కాంక్రీట్ జంగిల్‌లో మనశ్శాంతిని వెతుక్కోవాల్సి వస్తుందనీ, అది ఇక్కడి హెరిటేజ్ టవర్‌లో లభిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఈ నిర్మాణం అవసరమని అన్నారు. 430అడుగుల్లో అతి ఎత్తైన మందిరం ఉండటం రాష్ట్రానికి గర్వ కారణమనీ, 36-40 నెలల్లో దీన్ని పూర్తి చేసి, ఆ కార్యక్రమానికి కూడా తననే ఆహ్వానించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు అక్షయపాత్ర సహకారాన్ని కోరామని తెలిపారు. విద్యా, వైద్యం తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతలనీ, ఆపదలో హైదరాబాద్‌కు వచ్చి, ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి, అన్నార్తులకు ఆహారాన్ని అందించాలని కోరారు. దీనికి సంబంధించి మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దాతలు హరేకృష్ణ సంస్థకు సహకరించాలనీ, ఆ సొమ్ము ఆపదలో ఉండే ప్రజలకు తప్పకుండా చేరుతుందని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, గ్లోబల్ హరేకృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ మధుపండిట్ స్వామీజీ, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ కు పాలిగ్రాఫ్ టెస్ట్

(మొదటి తరువాయి)

చేశారు. ఢిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) నుంచి కోల్‌కతాకు చేరుకున్న పాలిగ్రాఫ్ నిపుణుల బృందం ఈ పరీక్షలు నిర్వహించింది. మరో ఇద్దరికి కోల్‌కతాలోని సీబీఐ కార్యాలయంలో ఆదివారం పరీక్ష నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌సహా నలుగురు ఇప్పటివరకూ పాలిగ్రాఫ్ పరీక్ష చేయించుకున్నారని అధికారులు తెలిపారు. సందీప్ ఘోష్ సహా ఏడుగురికి లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు కోర్టు అనుమతి కోరినట్టు సీబీఐ అధికారులు తెలిపారు. విచారణ సమయంలో ఈ పరీక్ష సాక్ష్యంగా ఉపయోగపడకపోయినా, సీబీఐ తదుపరి దర్యాప్తునకు ఈ ఫలితాలు దిశానిర్దేశం చేయనున్నాయి. ఘటన అనంతరం తానే దారుణానికి ఒడిగట్టినట్టు అంగీకరించిన సంజయ్ రారు పాలిగ్రాఫ్ టెస్ట్‌కు ముందు తాను నిర్దోషినని, తనను ఇరికించారని ఆరోపించడం గమనార్హం.

**మాజీ ప్రిన్సిపాల్ నివాసంలో సీబీఐ సోదాలు**

కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ నివాసంలో సీబీఐ అధికారులు ఆదివారం సోదాలు నిర్వహించారు. ఘోష్ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో ఆస్ప త్రిలో ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. సుమారు ఏడుగురు సీబీఐ అధికారులు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి బెలియా ఘట నివాసంలో ఘోష్‌ని విచారిస్తోంది. కేంద్ర భద్రతా బలగాలతో అధికారులు ఉదయం 6 గంటలకు ఘోష్ నివాసానికి చేరుకున్నారు. సుమారు గంటన్న రపాటు అధికారులు వేచిచూసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరో సీబీఐ అధికారుల బృందం ఆస్పత్రిలోని ఘోష్ కార్యాలయంలో సోదాలు నిర్వహించింది. ఇన్‌స్టిట్యూట్ క్యాంటీన్‌ను కూడా పరిశీలించింది. ఈ నెల 9న ట్రైనీ పీజీ డాక్టర్ లైంగికదాడి, హత్య ఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు రావడం తో దర్యాప్తును సీబీఐకి హైకోర్టు బదిలీ చేసింది. మూడు వారాల్లో స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని ఆదేశించింది. సంజయ్ ఘోష్ అవినీతికి పాల్పడినట్లు గతంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేసిన అక్తర్ అలీ ఫిర్యాదు చేశారు. పేషెం ట్స్‌కు అవసరమైన సామాగ్రిని సరఫరా చేసేవారి నివాసాలు, కార్యాలయాలపై కూడా సీబీఐకి చెందిన అవినీతి నిరోధక విభాగం దాడులు చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మాజీ మెడికల్ సూపరింటెండెంట్, ఆస్పత్రి వైస్ ప్రిన్సిపాల్ వశిష్ట్, వైద్య సంస్థ ఫోరెన్సిక్ విభాగానికి చెందిన మరో ప్రొఫెసర్, ఇతరులను కూడా విచారిస్తున్నట్టు పేర్కొన్నాయి. ఆర్‌జీ కర్ ఆస్పత్రి వద్ద నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకూ పొడిగించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్‌టీఎఫ్) ఆధ్వర్యంలో 'మహిళా సాధికారత-లింగ సమానత్వం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఉచిత బస్సు ప్రయాణం పథకం తీసుకొచ్చామని చెప్పారు. దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారి తీరును ఖండించారు. అన్ని రంగాల్లోనూ మహిళలు నిర్ణయాత్మక శక్తి కావాలని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు దక్కాలన్నారు. విద్యలో తారతమ్యాలు తగ్గించడం ద్వారా మహిళా సాధికారత సాధించవచ్చుననీ, అందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారత, స్వేచ్ఛ, హక్కులు, వారు మరింత ఎదగడానికి సూచనలు, సలహాలిస్తే స్వీకరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. రాష్ట్రంలో పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను పూర్తిచేశామన్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వై.ప్రశాంతి మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో ప్రగతి సాధించినా నేటికీ సమాజంలో మహిళలకు తగిన గౌరవం దక్కట్లేదని వాపోయారు. అమ్మాయి పుట్టిందంటే లక్ష్మీ పుట్టినట్టుగా భావించే సమాజం రావాలని ఆకాంక్షించారు. బాలికలను రక్షించేందుకు సమాజం మొత్తం నడుం బిగించాలని సభికులందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. మహిళా సాధి కారతలో మీడియా సముచిత పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ, ఏఐఎఫ్ఈఏ అధ్యక్షులు సుధీర్ కుమార్, ప్రధాన కార్యదర్శి నబ్ కుమార్ కర్మకార్, సలహాదారు కె.సుబ్బారెడ్డి, స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కృష్ణారావు, టీఆర్‌టీఎఫ్ అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, నాయకులు కావలి అశోక్ కుమార్, కటకం రవికుమార్, మిథిలేష్ శర్మ, మనోజ్ కుమార్, కమల్ లోచక్, కిరణ్ జ్యోతి, స్వర్ణ సమత, కె.బాల త్రిపుర సుందరి బిశ్వాల్, సంధ్యాప్రధాన్, ప్రణీద్, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా లెక్క ఇది

(మొదటి తరువాయి)

ఇక ముందు కూడా తన దూకుడును ప్రదర్శించనున్నట్టు స్పష్టం చేసింది. 18 ప్రాంతాల్లో 166 ఆక్రమణ కట్టడాలను కూల్చివేసి మొత్తంగా 43.94 ఎకరాలను ప్రభుత్వానికి స్వాధీనం చేసింది. చెరువులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. ఈమేరకు ఆదివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లతోపాటు పార్కు స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిలో పలువురు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు ఉన్నట్టు హైడ్రా తన నివేదికలో పేర్కొంది.

**కబ్జాదారుల్లో రాజకీయ, సినీ, క్రీడా రంగాల ప్రముఖులు**

చింతల్ చెరువులో స్థానిక బీఆర్ఎస్ నాయకులు రత్నాకరం సాయిరాజు అక్రమంగా నిర్మించిన 54 నిర్మాణాలను కూల్చివేసి 3 ఎకరాల 5 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. అలాగే నందగిరి హిల్స్‌కు సంబంధించి ఎమ్మెల్యే దానం నాగేందర్ మద్దతుతో ఆక్రమించిన పార్క్ స్థలంలోని 18 గుంటల భూమిని కూడా స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. బహదూర్ పురా ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబిన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మిరాజ్ రెహమత్ బేగ్ రాజేంద్రనగర్‌లోని బుమురౌఖ్ దౌలా చెరువులో అక్రమంగా నిర్మించిన రెండు ఐదంతస్తుల భవనాలు, రెండంతస్తుల భవనంతోపాటు మరో భవనాన్ని కూల్చివేశామని స్పష్టం చేసింది. ఇక్కడ మొత్తం 45 అక్రమ నిర్మాణాలు కూల్చివేసి 12 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినట్టు తెలిపింది. గండిపేట ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఖానాపూర్, చిలుకూరు వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన పల్లం రాజు సోదరులు పల్లం ఆనంద్, కావేరి సీడ్స్ యజమాని జీవీ భాస్కర్ రావు, మంథని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీల్ రెడ్డి, ప్రోకబడ్డీ యజమాని అనుపమ ఆక్రమంగా నిర్మించిన 8 భవనాలు, 14 తాత్కాలిక షెడ్లు, 4 ప్రహారీలను కూల్చివేసినట్టు వివరించింది. ఖానాపూర్, చిలుకూరు వద్ద గండిపేట ఎఫ్‌టీఎల్‌లోని 14 ఎకరాల 80 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొంది.

**హాట్ టాఫిక్‌గా ఎన్ కన్వెన్షన్ కూల్చివేత**

మాదాపూర్‌లోని తుమ్మిడికుంట చెరువులో అక్రమంగా నిర్మించిన అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించిన రెండు నిర్మాణాలను కూల్చివేసినట్టు హైడ్రా తెలిపింది. ఇక్కడ నాలుగెకరాల 9 గుంటల భూమి స్వాధీనం చేసుకున్నట్టు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో హైడ్రా పేర్కొంది. ఫిల్మ్‌నగర్ హౌసింగ్ సొసైటీ ప్రాంతంలో పార్కు స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన నిర్మాణాన్ని కూల్చివేసి 16 గుంటలు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. మన్సూరాబాద్‌లో 2 గుంటలు, ఎంపీ ఎమ్మెల్యే కాలనీలో 6 గుంటలు, బంజారాహిల్స్ మిథిలా నగర్‌లో ఎకరా 4 గుంటలు, ఫిల్మ్ నగర్‌లోని బీజేఆర్ నగర్‌లో నాలాపై అక్రమంగా నిర్మించిన స్లాబ్ ను కూల్చి వేసి 5 ఎకరాలు, గాజులరామారం మహాదేవపురం వద్ద ఒక గుంట, గాజుల రామారం భూదేవిహిల్స్‌లో ఎకరం ఒక గుంట, అమీర్‌పేటలో గుంట, చందానగర్ ఈర్ల చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న మూడంతస్తుల భవనం ఒకటి, నాలుగు అంతస్తుల భవనాలు రెండింటిని కూల్చివేసి 16 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా వివరించింది.

# మహిళలపై నేరాలకు కఠిన శిక్షలు

(మొదటి తరువాయి)

అన్నారు. 2014 వరకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.25,000 కోట్ల కన్నా తక్కువ రుణాలు ఇచ్చారని, గత పదేళ్లలో తమ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల సహాయం అందించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ 2,500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేశారు. ఈ నిధులతో 4.3 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 48 లక్షల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. లఖ్‌పతి దీదీ పథకం మహిళలకు ఆదాయాన్ని పెంపొందించడమే కాదు, భవిష్యత్ తరాలకు సాధికారత కల్పిస్తోందని అన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, దానిలో స్త్రీలది పెద్ద పాత్ర అని అన్నారు. రెండేండ్ల కిందట పరిస్థితి ఈ విధంగా లేదని అన్నారు.

# హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టి రూ.300 కోట్ల పెనాల్టీ వేశారు. నానా ఇబ్బందులు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పారు. ఆ పార్టీలో చేరగానే మైనింగ్ కేసు అటకెక్కింది. బీఆర్ఎస్ మరో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భయంభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారు" అని హరీశ్ విమర్శించారు. రుణమాఫీని పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపించారు. "రాష్ట్రంలో అర్హులైన సగం మందికి కూడా రుణమాఫీ కాలేదు. మంత్రులు రుణమాఫీ పైన కుంటిసాకులు చెప్పుతున్నారు. సాంకేతిక కారణాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. తక్షణమే రైతు భరోసా ఇవ్వడంతో పాటు వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలి" అని డిమాండ్ చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో ప్రజలు పిట్టల్లాగా రాలిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. "ప్రయివేటు అస్పత్రుల్లో బెడ్స్ కోసం రోగులు అష్టకష్టాలు పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే 36శాతం డెంగ్యూ కేసులు పెరిగాయి. ప్రభుత్వ దవాఖానాల్లో మందుల్లేవు. గాంధీ ఆస్పత్రిలో సాధారణ మందులు కూడా అందుబాటులో లేవు. వీటి నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ సర్కార్ హైడ్రా నాటకమాడుతోంది" అని విమర్శించారు. నెలకు రూ. 8,125 కోట్ల చొప్పున ఎనిమిది నెలల్లో రూ. 65 వేల కోట్ల అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ అప్పు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ముఖ్యమంత్రి అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికైనా హైడ్రా డ్రామాలు పక్కన పెట్టి అర్హులైన రైతులకు రుణమాఫీ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.


# కులగణనపై రాహుల్ ఫోకస్

(మొదటి తరువాయి)

పొందలేకపోతే రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, కాపాడడం సాధ్యం కాదని చెప్పారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 సంవత్సరాలు అయినప్పటికీ దేశ జనాభాలో 90 శాతం మంది అట్టడుగునే ఉన్నారని, కార్పొరేట్ ప్రపంచం, మీడియా, న్యాయ వ్యవస్థలో వారి ప్రాతినిధ్యం చాలా స్వల్పంగా ఉండడం లేదా అసలు లేకపోవడం జరుగుతోందని రాహుల్ వివరించారు. కులగణన కాంగ్రెస్‌కు కీలకమైన విధాన నిర్మాణాన్ని అందిస్తుందని ఆయన చెప్పారు. దేశంలో సామాజిక-ఆర్థిక, సంస్థాగత సర్వే చేపట్టాలని కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. సంపద కేవలం ఐదు లేక పది శాతం మందికే పంపిణీ కాకూడదని, దానిని ప్రజలందరికీ పంచాలని, అదే తన విజన్ అని తెలిపారు. దళితులు, వెనుకబడిన తరగతులు, ఆదివాసీలకు సమాన భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. అప్పుడే దేశ వ్యవహారాల్లో వారి గొంతుక వినిపిస్తుందని, దాని వనరులపై పెత్తనం వస్తుందని అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉన్నదని రాహుల్ సూచించారు. వాహనంలోని ఇంజిన్‌లో ఉండే సిలిండర్లను ఆయన ఉదాహరణగా చూపారు. 'ఒక్కటి కాకుండా మొత్తం పది ఇంజిన్లు పనిచేయాలని నేను కోరుకుంటాను' అని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లపై యాభై శాతం పరిమితిని విధించడం తనకు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. జనాభాలో దామాషా, శాతం ఆధారంగా ప్రాతినిధ్యం, భాగస్వామ్యం ఉండాలని అభిప్రాయపడ్డారు. లేటరల్ ఎంట్రీ ద్వారా రిజర్వేషన్లను ఎత్తేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాహుల్ ఆరోపించారు.

# టీడీపీ కమిటీలు రద్దు

(మొదటి తరువాయి)



కమిటీలను రద్దు చేశారు. వీలైనంత త్వరగా రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని నియమిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో టీడీపీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలని నేతలకు సూచించారు. ఇకపై అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా సభ్యత్వాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలని నేతలను కోరారు. సభ్యత్వాలను పెద్ద ఎత్తున నమోదు చేయించిన నేతలకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. తనకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లవంటివనీ, రెండు ప్రాంతాలు సమానాభివృద్ధి చెందాలనేదే టీడీపీ అభిమతమని పేర్కొన్నారు. పార్టీ నుంచి నేతలు వెళ్లిపోయినా.. గ్రామాల్లో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని చెప్పారు. క్యాడర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏపీ తరహాలోనే కష్టపడి పని చేయాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేయడం కోసం ఇకపై ప్రతినెలలో రెండు రోజులు రాష్ట్రానికి వస్తానని చెప్పారు. రాష్ట్రంలో పార్టీకి నూతన జవ సత్వాలు అందించేందుకు యువ రక్తాన్ని ప్రోత్సహిస్తామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచిం చారు. తెలుగు ప్రజలు 45 ఏండ్లుగా తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని చెప్పారు. అందుకు తగినట్టే పార్టీ నిరంతరం ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు. చంద్రబాబుతో బాబు మోహన్ భేటీ ఏపీ సీఎం చంద్రబాబునాయుడును మాజీ మంత్రి బాబు మోహన్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆదివారం కలిశారు. రాజకీయాలపై చర్చించారు. అయితే బాబు మోహన్ త్వరలో తెలంగాణ టీడీపీలో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఘనంగా బీపీ మండల్ జయంతి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, కొర్ర పిడత సురేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, బీసీలకు 27% రిజర్వేషన్ ప్రాధాన్యతను మరియు బీపీ మండల్ యొక్క ప్రత్యేకతలను వివరించారు.




-బీపీ మండల్ ప్రత్యేకతలు:

1.లిమండల్ కమిషన్:లి 1979లో బీపీ మండల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిషన్, భారతదేశంలో ఆర్థిక మరియు సామాజికంగా వెనుకబడిన కులాల పరిస్థితులను అధ్యయనం చేసింది. ఈ కమిషన్ సిఫారసు చేసిన 27% రిజర్వేషన్ ప్రాతిపదికన అణగారిన తరగతులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించబడింది. 2. లిరిపోర్ట్లి: మండల్ కమిషన్ 3743 పేజీల రిపోర్ట్ సమర్పించింది, ఇందులో 52% మంది జనాభా సామాజిక, ఆర్థికంగా వెనుకబడినవారని గుర్తించింది. ఇందులో 11 రకాల మల్టీ-డైమెన్షనల్ పారామీటర్స్ ఆధారంగా బీసీల గుర్తింపు జరిగింది. 3. లిరిజర్వేషన్ల అమలు:లి బీపీ మండల్ సిఫారసుల ఆధారంగా 1990లో కేంద్ర ప్రభుత్వం 27% రిజర్వేషన్లు అమలులోకి తెచ్చింది. ఇది అప్పటి భారతదేశ రాజకీయ, సామాజిక రంగాలలో గొప్ప పరిణామంగా నిలిచింది. 4. లిసామాజిక న్యాయం:లి మండల్ కమిషన్ రిపోర్ట్ ద్వారా బీసీల హక్కుల పరిరక్షణకు, సమాన అవకాశాలు కల్పించేందుకు బీపీ మండల్ కృషి చేశారు. ఆయన ప్రతిపాదించిన విధానాలు బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలలో ఎదుగుదలకు బాటలు వేశాయి. 5. స్వచ్ఛంద ఐక్యత: బీపీ మండల్ ఆశయాలను సాధించడానికి, బీసీ సంఘం నాయకులు బీసీలందరినీ ఐక్యంగా ఉండాలని, కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజు, శివకృష్ణ, ఉమామహేశ్వరరావు, జలనీల రాజశేఖర్, చెరుపల్లి సుధాకర్, సుదర్శన్, మందా లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. బీసీల హక్కుల కోసం బీపీ మండల్ ఆశయాలను నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆవశ్యకతను నేతలు వివరించారు.

## కిమిసంహారక మందు సేవించి వ్యక్తి మృతి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



క్రిమిసంహారకమందు సేవించి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆత్మకూరు మండలంలోని లింగరాజు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి గ్రామానికి చెందిన అంబోజు నరసింహ (54) తన కుమార్తె పెళ్లి కోసం చేసిన అప్పులు తీరకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఈనెల 24 వ తేదీ సాయంత్రం అతని కుమారుడైన వెంకన్నకు ఫోన్ చేసి తాను విషం తాగి వలిగొండ మండలం లోతుకుంట గ్రామ సమీపంలో ఉన్నట్లుతెలియజేయడంతో అక్కడి గ్రామస్తులు భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించడంతో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు,చికిత్స పొందుతూ 25 వ తేదీ ఉదయం రెండు గంటలకు మృతి చెందాడు.మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తుజరుగుతున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.

## స్వర్ణగిరీ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బండ్రు దంపతులు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి తిరుమల తిరుపతిగా పేరుపొందింది స్వర్ణగిరి - శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయములో తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభరాణి - బండ్రు భాస్కర్ దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రోజు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు.

## సందిల భాస్కర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**-తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ జన్మదినం సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన తాజా మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు మండల నాయకులు.

## కాలిపోయిన గడ్డివాము

**-గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ మండలం కురియ తండా గ్రామంలో గత మూడు నెలలుగా గుడిసెలు గడ్డివాములు దగ్ధమవుతున్నాయని తెలిసి ఆదివారం జనవిజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధనావత్ సూర్య, ఉప సర్పంచ్ ధనావత్ థావు మాట్లాడుతూ గ్రామంలో మధ్యాహ్న సమయంలో ధనావత్ నంధ్యా, సోమ్లా గుడిసెలు, ధనావత్ విజయేందర్ 500 కట్టల గడ్డివాము కాలిపోయిందని తెలిపారు.జన విజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ రాజు, కోల శ్రీనివాస్, కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మంత్ర తంత్రాలను నమ్మి ఆర్థికంగా, మానసికంగా నష్టపోకూడదని శాస్త్రీయంగా ఆలోచించి తగు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.జె కొండల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి కందుకూరి సుదర్శన్ మాట్లాడుతూ గ్రామంలో త్వరలో మూఢనమ్మకాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ధనావత్ బలరాం, మహేష్, హరి, వాల్య, తేజ,బబ్రు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య . అనంతరం వివిద పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిది శేఖర్ పిల్లల నూతన వస్త్రాలంకరణలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కట్టెకోల హన్మంతు, బత్తిని ఉప్పలయ్య, ఎగ్గిడి యాదగిరి,ఎద్దు వెంకటేశ్వర్లు, పైళ్ల దామోదర్ రెడ్డి, బొబ్బల అంజిరెడ్డి, పాశం అనంతరెడ్డి, గుండేగాని ఐలయ్య, రంగ స్వామి,ఉగ్గే నరేష్, కూరెళ్ల అనిల్,కోరే మల్లేష్,వేముల నర్సింహా,చిత్తర్ల అనిల్,తొండల అనిల్,గుండెగాని కిరణ్, విద్యాసాగర్ శేఖర్, రాజు, వెంకన్న, భరత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టమీది ముత్యాలమ్మ తల్లికి బోనం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



శ్రావణమాసపు బోనాల పండుగ సందర్భంగా మిర్యాలగూడ 2వ వార్డులో పందిర్లపల్లి చెరువు కట్ట పక్కన కొలువైన కొంగు బంగారు తల్లి శ్రీ శ్రీ శ్రీ కట్టమీది ముత్యాలమ్మ తల్లికి ఆదివారం భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించడం జరిగింది. 2వ వార్డు కౌన్సిలర్ బాసాని అలివేలు గిరి ఆధ్వర్యంలో ఈ పండుగను ఘనంగా నిర్వహించారు.తాళ్లగడ్డ, చైతన్య నగర్, చౌదరి కాలనీ, రామచంద్ర గూడెం నుండి అధిక సంఖ్యలో మహిళలు బోనాలను తీసుకువచ్చి ముత్యాలమ్మ తల్లికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే గాయం ఉపేందర్ రెడ్డి, స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలకృష్ణ, జలంధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ తదితరులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తమ ప్రసంగంలో ఈ ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాల మహత్తును వివరిస్తూ, భక్తుల భక్తి శ్రద్ధలను అభినందించారు. భక్తులతో కళకళలాడిన ఈ వేడుకలో పాల్గొన్న వారంతా తల్లికి తమ పూజలు సమర్పించుకుని, కట్టమీది ముత్యాలమ్మ తల్లికి శిరస్సు వంచారు.

## ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుత పాయి కళాశాలలో స్వాగతం పార్టీ వేడుకలు




**తరంగాలు/పర్వతగిరి:**




పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుత పాయి జూనియర్ కళాశాలలో ఆదివారం రోజు అంగరంగ వైభవంగా వెల్కమ్ పార్టీ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జనార్ధన్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పోటీపడి చదవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. మరియు అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది. సమావేశం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏ ఓ సత్యనారాయణ , రాంబాబు , మహేశ్వర్, జయశంకర్, సైదులు, గుంశావళి, శ్రీనివాస్,హైమావతి, ప్రశాంత్, మహేష్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఇందిరానగర్ అమ్మవారి బోనాలు

**-బోనం ఎత్తుకున్న కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి మారెమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి గ్రామదేవతలకు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు ఊరేగింపుతో అమ్మవార్లకు బోనం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ శ్రావణమాసంలో గ్రామ దేవతలకు కొలుచుకునే విధంగా అమ్మవారులకు బోనం నైవేద్యం సమర్పించి గ్రామ పట్టణ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా చూడాలని అమ్మవార్లను దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకోవడం జరిగింది. వాన కాలంలో కురిసే వర్షాలకు ప్రజలకు ఆవులకు గేదెలకు మేకలకు క్రిమి కీటకాలు సంచరించి అంటూ వ్యాధులు రాకుండా పురాతన కాలం నుండి కూడా గ్రామ దేవతలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోనాలు సమర్పించి అమ్మవార్లను ప్రత్యేక పూజలు నిర్వహించడం సాంప్రదాయపదంగా వస్తుంది. భావితరాలు కూడా మన సాంప్రదాయం సంస్కృతి పద్ధతులను తెలియజేసే విధంగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో బర్రె మహేందర్ గాయపాక స్వామి గంగారం రమేష్ గాయపాక వెంకటేష్ బర్రె ప్రభాకర్ ప్రవీణ్ నరేష్ సాయి దాసరి మధు నోముల మల్లేష్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## చిల్లకల్లుకు తరలిస్తున్న ఆరు కేసుల తెలంగాణ మద్యం సీజ్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ నుండి జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామమునకు మారుతి సుజుకి సియాజ్ కారులో తరలిస్తున్న ఆరు కేసుల మద్యాన్ని స్వాధీనం చేసుకోవటం జరిగింది. చిల్లకల్లు గ్రామానికి చెందిన మల్లెల అనిల్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యం ను విక్రయించుటకు మరియు ఫోన్ పే ద్వారా డబ్బులను పొందటానికి ఉపయోగిస్తున్నటువంటి ఒప్పో స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకోవటం జరిగింది. ఈ కేసులో ఇతని వెనకాల ఇతర నిందితులు ఎవరైనా ఉన్నారా అనేది తదుపరి దర్యాప్తులో తెలుస్తుందని జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు.

# ఖమ్మం నగరం మార్బుల్ మేస్త్రీల సమ్మె విరమణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం నగరంలోని ఆగస్టు 15నుండి ఆగస్టు 24 వరకు రేట్లను పెరగాలని మార్బుల్ మేస్త్రీల సమ్మె చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్ని అడ్డాల మార్బుల్ మేస్త్రీ లు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఒకే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తీర్మానం చేశారు. ఒకే సంఘం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఈరోజు నుండి నడుస్తుందని తెలిపారు. ఆగస్టు 25 న ఎస్కె గోరెమియ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రేట్లు పెంచుకొనుటకు రేపటినుండి ఆగస్టు26 సోమవారం నుండి పనులు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ సమావేశానికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి ముద శ్రీనివాసరావు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ఐక్యమత్యంతో ఉండాలని అలా ఉంటే ఏ సమస్య అయినా వెంటనే సాధించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. అధ్యక్షులు రెంటపల్లి మోతేరయ్య మాట్లాడుతూ మాకు సహకరించినటువంటి అందరికీ షాపు యజమానులకు బిల్డింగ్ వర్కర్స్ యజమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మార్బుల్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ఎస్కే జానీమియా, బండి పుల్లయ్య,ఎండి వాజిద్, ప్రధాన కార్యదర్శి ఏస్ కె.గోరేమియా, కోశాధికారి ఏస్ కె.మౌలానా, ఉపాధ్యక్షులు ఎండి గౌస్, సహాయ కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాషా, ప్రచార కార్యదర్శి ఎస్కే జానీమియా, షేక్ మీరా, కార్యవర్గ సభ్యులు బండి రమేష్, ఎస్కే యాకూబ్, పాషా బాడిశ వెంకటేశ్వర్లు ఎస్కే జానీ మియా, నల్లగట్ల నరసయ్య, ఎస్కే సలీం, షేక్ రషీద్, ఎం నాగరాజు, పెరుమల్లపల్లి మహేష్, కర్నె౦ కోటేశ్వరరావు, చామకూరి కోటయ్య, మాతంగి వెంకటేశ్వర్లు ,ఎండి అన్వర్, పాషా ఎస్ కే యాకోబ్, బొందాల రామారావు, బుగ్గారపు వెంకటేశ్వర్లు,బండి చంద్రశేఖర్,ఎస్కే సలీం, రామకృష్ణ ,ఎస్కే గౌస్,ఎస్ కే జానీమియా,పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్న జయప్రదం చేసినందుకు యూనియన్ నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు

# పాలకుర్తి ప్రెస్ క్లబ్ కు భవనం కేటాయించాలి

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన పాలకుర్తి ప్రెస్ క్లబ్ బృందం**




**తరంగాలు / పాలకుర్తి** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రజలతో మమేకమైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అధికారికంగా ఏర్పాటు చేసిన పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యాలయానికి భవన ఏర్పాటుకు ఖాళీ స్థలం మరియు భవన నిర్మాణం కొరకు నిధులు కెటాయించాలని పాలకుర్తి ప్రెస్ క్లబ్ బృందం ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ని వారి తొర్రూరు నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి వినతి పత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్, ప్రధాన కార్యదర్శి చెరిపల్లి అశోక్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక సమస్యలపై చర్చించారు. జనగామ జిల్లా కేంద్రంలో పోటీపడుతున్న పాలకుర్తి అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనేక ఏళ్లుగా జర్నలిస్టులు ప్రజలకు సేవలు అందిస్తున్న తరుణంలో వారికి ప్రెస్ క్లబ్ భవన్ తో పాటు స్టల కేటాయింపులు జరిపి భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులను మంజూరీ చేయించవలసిందిగా వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు కమ్మగాని నాగన్న,అబ్బోజు యాకస్వామి,గజ్జి సంతోష్ కుమార్,ఎడవల్లి యాకన్న, గాదపాక కిరణ్,కొత్తకొండ వాసు, తుటి పరశురాములు. వన్నాల ధనుంజయ, బహుజన కులాల ఐక్య వేదిక వ్యస్థాపక అధ్యక్షుడు గుమ్మడిరాజుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై పత్రికా సమావేశం నిర్వహించిన తాజా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో రుణమాఫీ మరియు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల గురించి నిర్వహించిన పత్రిక సమావేశంలో పాల్గొన్న తాజా మాజీ ప్రభుత్వ విప్, తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి. కల్లూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు మరియు రుణమాఫీ పూర్తిగా అమలు కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని రైతులకు పెట్టుబడి సహాయం అయిన రైతు బంధు ఇవ్వకుండా మోసం చేస్తుందని అలాగే ముఖ్యమంత్రి మరియు తదితర మంత్రులు రాష్ట్రంలో మాట్లాడే భాష సరిగా లేకుండా ఉందని ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పత్రికా సమావేశంలో మాట్లాడటం జరిగింది.

## విద్యుత్ షాక్ తో మూగజీవి మృతి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని దేవునితండా నుండి తిరుమల నాథ స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కారణంగా పాడిగేదే మృతి చెందింది. గతంలో ప్రమాద కరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను పక్కకు తొలగించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగి మూగ జీవి మృతి చెందినదని గిరిజన తండా వాసులు తెలిపారు.

## తిమ్మాపురం గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** శ్రావణమాసంలో చేసుకుంటున్న బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రోజు తిమ్మాపురం గ్రామంలో గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించడం జరిగింది. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ పండుగను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు బోనాలను తీసుకువచ్చి కోటమైసమ్మ తల్లికి, మారమ్మ తల్లికి,ముత్యాలమ్మ తల్లికి సమర్పించుకున్నారు. ఈ పండుగ సందర్భంగా భక్తులతో గ్రామంలోని ఆలయాలు కళకళలాడినవి. ఈ బోనాల వేడుకలో పాల్గొన్న భక్తులు తల్లులకు భక్తితో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## కొండాలమ్మ తల్లికి బోనం సమర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** లయాదాద్రి భువనగిరి జిల్లా మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ పురస్కరించుకుని కొండాలమ్మ తల్లికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అనిత - ఐలయ్య దంపతులు బోనం సమర్పించారు. మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని, కొండాలమ్మ తల్లికి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బండ్ల బోనం కార్యక్రమాన్నీ ట్రాక్టర్ నడుపుతూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు జిల్లా స్థాయి సభ్యత కార్యక్రమం

**-యాదగిరిగుట్ట పట్టణంలో హాజరుకానున్న బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘంలో తేదీ 27/08/2024 మంగళవారం రోజున జరగబోయేటువంటి జిల్లాస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు మరియు ఓబిసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు పాల్గొంటున్నారు అని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం స్థానిక సంస్థల్లో పార్టీని బలోపేతం చేయడానికి మరియు రాబోయే ఎన్నికల్లో ప్రత్యేక స్థానాలు గెలిపించుకుంటామని తెలియజేయడం జరుగుతుంది. మరియు పార్టీ సభ్యత్వ నమోదు ప్రబారి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి గజం సంతోష్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, ఓబీసీ మోర్చా నరేష్, బీజేవైఎం నాయకులు శ్రావణ్, శివ, కర్రే శ్యామ్, భోగ అజయ్, గాదె వంశీ,తదితరులు పాల్గొన్నారు.




# కంపసాగర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికుడికి ఆర్థిక సహాయం

-కొండ భాస్కర్

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
కంపసాగర్ గ్రామానికి చెందిన మైనం పెంటయ్య, గ్రామ పారిశుద్ధ్య కార్మికుడు, కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసింది. ప్రమాదం తరువాత, ఆయన హైదరాబాద్‌లో చికిత్స తీసుకోగా, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ పరిస్థితిలో, పెంటయ్యను పరామర్శించేందుకు కొండ భాస్కర్, గ్రామానికి వచ్చి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెంటయ్యకు ఆర్థికంగా సహాయంగా, రూ. 10,000/- మద్దతుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్నేహితులు, మరియు



అనేక మంది గ్రామస్తులు పాల్గొన్నారు. వారిలో ముఖ్యులు మైనం నాగయ్య, పరంగి నాగరాజు, మామిడి వెంకన్న, కోట్ల కోటయ్య, పాతకోటి గురువయ్య, మైనం కృష్ణ, బోల్లెంపల్లి రేవంత్, దైద అరుణ్, వల్లపు వెంకన్న, ఎల్లవుల శీను, బందారపు యాదగిరి, మేదరి సైదులు, జిట్టబోయిన నాగరాజు, ఎల్లవుల మహేష్, డాక్టర్ లక్ష్మణ్, బోడ్డుపల్లి సతీష్, సింగం సైదులు తదితరులు ఉన్నారు. ఈ సంఘటన గ్రామ ప్రజల మద్దతు మరియు సహకారం ఎంతటి విలువైనదో తెలిపింది. గ్రామస్థులు, పేదలకు, వృద్ధులకు, అనారోగ్య బాధితులకు ఎల్లప్పుడూ చేయూత అందించాలని అనుకుంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో సామాజిక బాధ్యతను అవగాహన చేయడమే కాకుండా, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

-సామాజిక కార్యకర్త కర్నె రవి





పినపాక /తరంగాలు
మణుగూరు వంద పడకల ఆసుపత్రి లో ఎక్కువగా డెంగ్యూ వైరస్ , మలేరియా, ట్రైపాడ్, వ్యాదులతో ప్రజలు భాదపడుతున్నారని, అధికారులు ప్రజారక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. గ్రామపంచాయతీ, మణుగూరు మున్సిపాలిటీ అధికారులు గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, దోమలు ముందు పిచికారి చేయాలన్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ఇంటి చుట్టుపక్కల కుంటలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, లేకపోతే దోమలు స్థావరాలు ఏర్పాటు చేసుకొని విషజ్వరాలు కల్గిస్తాయన్నారు. మన ఇంట్లో, ఇంటి చుట్టుపక్కల వాడి పడేసిన డిస్పో గ్లాసులలో, కూలర్లలో వాడని నీటి తొట్టిలలో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు చేరి డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. తక్షణమే నీరు నిల్వ లేకుండా చేసి డెంగ్యూ వైరస్ దోమలకు తావు లేకుండా చేయాలన్నారు. మన ఇంటిచుట్టూ ఉండే పరిసరాల్లో చెత్తను ఏరిపారేసి పరిసరాలు పరిశుభ్రంగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

# డెంగ్యూ,మలేరియా టైఫాయిడ్ లను నివారిద్దాం

-పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ నరేష్ నాయక్, భుక్యా సురేష్ నాయక్





తరంగాలు /పాలేరు ఆర్సి :-
డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ లను నివారిద్దామని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ నరేష్ నాయక్ భూక్య సురేష్ నాయక్ డెంగ్యూ జ్వరాన్ని నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం దోమల నివారణ అని అన్నారు.అదేవిదంగా పొడవాటి స్లీవ్‌లు మరియు పొడవాటి ప్యాంట్‌లు చర్మాన్ని వీలైనంత వరకు కప్పి ఉంచే దుస్తులను ధరించాలాన్నారు.మీ చర్మం ఎంత తక్కువగా బహిర్గతమైతే, కాటుకు గురయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు.ఇది సాధారణంగా దోమలను తరిమికొడుతుంది కాబట్టి లేత రంగు దుస్తులు ధరించడం కూడా మంచిదన్నారు. గర్భిణీలు, పిల్లలు, వృద్ధులు, తీవ్రమైన వ్యాధులు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా,పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

# గనుల సమీపంలో బెల్ట్ షాపులు బంద్ చేయించండి

-ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు

పినపాక /తరంగాలు
మణుగూరు గనుల సమీపంలో బెల్ట్ షాపులు కార్మికులను రా రమ్మని ఆకర్షిస్తున్నాయని తద్వారా ప్రమాదాలకు కారణ భూతం అవుతున్నాయని తక్షణమే బెల్ట్ షాపులు బంద్ చేయించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు సింగరేణి మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసినట్లు బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా మైన్స్ కు దగ్గర్లో వైన్స్ అనగా అనేక బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. మూడు పుల్లులు ఆరు హోపూలుగా వర్ధిల్లుతున్నాయని అట్టి బెల్ట్ షాపులకు ఎలాంటి అనుమతులు లేవని సమాచార హక్కు చట్టం ద్వారా



తను అడిగిన జవాబుగా ఎక్సైజ్ విభాగం అధికారులు రాతపూర్వకంగా తెలిపారన్నారు. ఇది ఇలా ఉండగా ఈ బెల్ట్ షాపులు గనులకు దగ్గరలో ఉండటంతో పలురు కార్మికులు మద్యానికి బానిసలు అవుతున్నారు మరి కొంతమంది ప్రమాదాలకు కూడా గురికావడం లేదా కారణం అవుతున్నారు అందుకు ఇటీవల సంచలనం సృష్టించిన కూనవరం లో ఆటోను ఢీకొన్న ప్రమాదంలో పలువురు తీవ్ర గాయాలు కావటం మరియు రెండు రోజుల క్రితం కూనవరం గేటు వద్ద వోల్వో డ్రైవర్ ను కారు ఢీకొన్న సంఘటనలో సెక్యూరిటీ గార్డ్ మద్యం మొత్తం డ్రైవింగ్ చేయటం లాంటి సంఘటనలో దేహశుద్ధి ,"మద్యం మత్తులో సింగరేణి కార్మికులు ప్రమాదాలు"కొంతమంది చేస్తున్న ఇలాంటి సంఘటనల మూలంగా సింగరేణి ఉద్యోగులందరికీ చెడ్డ పేరు వస్తున్నదని దయచేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మద్యానికి బానిసలైన కార్మికులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రమాదాలకు కారణం అవుతున్న మల్లారం గేటు వద్ద నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు అనధికారికంగా నడుస్తున్న బెల్ట్ షాపులను బంద్ పెట్టే విధంగా ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు కర్నె బాబురావు తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు బాబురావు తెలిపారు.ఎస్ ఓ టు జి ఎం కూడా సానుకూలంగా స్పందించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారి చల్లని చూపు హనుమకొండ ప్రజలపై మెండుగా ఉండాలి

-60వ డివిజన్ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
మచిలీ బజార్ రాగన్న దర్వాజ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 60వ డివిజన్



కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ అనంతరం నిర్వహించిన ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో అభినవ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు హనుమకొండ ప్రజలపై మెండుగా ఉండాలని కోరుకున్నారు... ప్రజలకి బోనాల శుభాకాంక్షలు తెలియజేసి, ఇంత ఘనంగా బోనాల పండుగ నిర్వహించిన నిర్వహకులను ఈ సందర్భంగా అభినందించారు.

# శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 111వ ఉచిత మెగా వైద్య శిబిరం





తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ సహకారంతో 111వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున చందుపట్ల గ్రామంలో స్వర్గీయ చిదరకంటి మైసయ్య జ్ఞాపకార్థం మండలంలోని చందుపట్ల గ్రామం నందు వారి కుమారుడు సిద్ధిరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్ పాల్గొని గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక సమస్యలు వాటికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు మరియు డెంగ్యూ విష జ్వరాలు నియంత్రణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ వైద్య శిభిరంలొ పాల్గొన్న 200 మందికి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలొ శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ , ప్రముఖ న్యాయవాది సిద్ధిరాములు , పిఎసిఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి బొక్క కొండల్ రెడ్డి , మాజీ సర్పంచ్ చిన్నం పాండు మరియు గ్రామ పెద్దలు,ప్రజలు హాజరయ్యారు.

# ఘనంగా బీపీ మండల్ 206 వ జయంతి



తరంగాలు /ఖమ్మం టౌన్ /
మండల్ స్ఫూర్తి బీసీల ఐక్యత కు నాంది పలుకాలి .బీసీల సాధికారతకు బీసీల రిజర్వేషన్ సాధనకు కృషిచేసిన బిపి మండల్ స్ఫూర్తి ఇకనైనా బీసీల ఐక్యతకు నాంది పలకాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు రిటైర్డ్ సిఐ పుల్లారు నాగయ్య , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్. నజిమా, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వీర నారిమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి అధ్యక్షతన జరిగిన బీపీ మండల్ జయంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న బీసీల సాధికారత తోనే సామాజిక సాధికారత సాధ్యమన్నారు. బీసీల సాధికారత , బీసీల రిజర్వేషన్ కోసం బీపీ మండల్ తన జీవితాన్ని అంకితం చేశారని , ఆయన స్ఫూర్తితో బీసీలు సామాజిక సాధికారత కోసం ఐక్యత దిశగా రాజ్యాధికారం కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా కార్యదర్శి జాన్ బీ , జిల్లా సహాయ కార్యదర్శి త్రివేణి , ఉపాధ్యక్షురాలు జ్యోతి , నాయకులు భవాని ,నాగమణి, లలిత ,కల్పన, పార్వతి , సుశీల, ఉష , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎం. హనుమంతరావు రవీందర్ నాయక్ , పి. నాగేశ్వరావు, వీరన్న, శ్రీనివాస్ , మురళి, మోహన్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



వెల్దండ తరంగాలు
బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు కార్యకర్తలు అభిమానులు నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి భాస్కర్ రావు మాజీ ఎంపీటీసీ నిరంజన్ మాజీ సర్పంచ్ తిరుమలరావు మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్ యువ నాయకులు జంగిలి ఆనంద్ జంగిల్ యాదగిరి అజిలాపూర్ రమేష్ గౌడ్ జంగిలి ప్రసాద్ మట్ట శ్రీను గౌడ్ అని పోలే అశోక్ జంగిలి ప్రవీణ్ తుంగ శ్రీను జోగు రవికుమార్ కొండలు యాదవ్ శేఖర్ అంజయ్య జంగిలి రవి కళాకారుడు వెంకట్ బైరాపురం వెంకటయ్య పిల్లి దేవేందర్ శేఖర్ శ్రీనివాసులు రవికుమార్ గౌడ్ మల్లేష్ ముదిరాజ్ బాలు చంద్రయ్య జాఫర్ చంద్రమౌళి హనుమంతు హనుమంతు నాయక్ సక్రు నాయక్ మీసాల రాజు మంగళగిరి సత్యం ఈదులపల్లి శ్రీనివాస్ ఈదులపల్లి జగన్ మట్ట పర్వతాలు కూన భాస్కర్ గుండాల మహేష్ అనిల్ నరసింహ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నమిండ్ల శ్రీనన్న పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కందుకూరి రజినీకాంత్ కన్వీనర్ టీపీసీసీ లీగల్ సెల్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

నమిండ్ల శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ కందుకూరి రజినీకాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...అన్నా అనగానే.. ఆప్యాయంగా పలకరిస్తూ బంధువును కాకపోయినా అభిమానిస్తూ రక్త సంబంధం లేకపోయినా అండగా నిలుస్తారు ఆకలి తెలుసుకుని అనురాగాన్ని పంచుతారు ఆపదలో ఉంటే అరక్షణం ఆలస్యంగా చేయకుండా వస్తారు కోవిడ్ లో ఎంతో మందికి సాయం చేశారు యువతకి ఆదర్శంగా నిలిచారు మీ ప్రస్థానంలో ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపారు. నమ్మినోళ్లందరికీ వెన్నుదన్నుగా నిలిచారు మీతోనే నడిచేవాళ్లకి నిండు గౌరవాన్నిచ్చారు మీరు నమ్మిన సిద్ధాంతంలో రాజీపడలేదు మీరు నమ్మిన నాయకుడి కి అడుగులో అడుగయ్యారు నాయకత్వంలోనే కాదు...మానవత్వంలోనూ సాటిలేదని నిరూపిస్తూ ఇలానే నిండు నూరేళ్లు ఆరోగ్యంగా..ఆనందంగా ఉండాలన్నా.. అంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పోచమ్మ బోనాలలో పాల్గొన్న

**- బొనగాని యాదగిరి గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ :**

హనుమకొండ జిల్లా కడిపికొండ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, నర్మెట వెంకటరమణ గౌడ్ ల ఆహ్వానం మేరకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ బోనాల జాతర లో పాల్గొన్నారు.అనంతరం ఎంతో భక్తి శ్రద్దలతో,శివసత్తుల పునకాలతో సాగుతున్న పూజ వేడుకలలో బొనగాని యాదగిరి గౌడ్ పాల్గొని గౌడ కులస్తులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ వేడుకలలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, నాయిని అమరేందర్ రెడ్డి, బయ్యాగాని కుమారస్వామి గౌడ్, నర్మెట సుధాకర్ గౌడ్, నర్మెట వేణుగోపాల్ గౌడ్, బత్తిని విజయగిరి గౌడ్, బుర్ర మధు గౌడ్, సంపత్ రావు, నాయిని యాదగిరి, దామేరుప్పుల శ్రీనివాస్, నూతక్కి సతీష్, పైడిపాల శ్రీనివాస్, బిల్లా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులను బంధించే ప్రభుత్వం కాదు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆదివారం ఉదయం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల శాంతియుత ధర్నా జరిగింది.ఈ ధర్నా లో టిపిసిసి అధికార ప్రతినిధి,నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్, మేడారపు సుధాకర్ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్,కాంగ్రెస్ నేత లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించే ప్రభుత్వమే కానీ హక్కులను బంధించే ప్రభుత్వం కాదని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని,ఉద్యమ సమయంలో కేసీఆర్ అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్ వ్యవస్థ కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండవని హామీ ఇచ్చి,పదేళ్ల పాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించారు.కెసిఆర్ ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను తమ స్వార్థం కోసం పుట్టగొడుగుల్లా పెంచి పోషించారు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని,రెండు లక్షల మంది వరకు ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ప్రభుత్వం ఒక గొడుగు కిందకు తెచ్చేందుకు కృషి చేస్తుందని,ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించేలా పే స్కేల్ వచ్చేలా త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి కోరతామని,అతి తొందర్లోనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లకు ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారం చూపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య,నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి నరేష్,రాష్ట్ర నాయకులు దుర్గం వినోద్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి నాయకులు బొల్లం గోవర్ధన్, కె.సంతోష్ కుమార్, జె.కృష్ణ,జి.సంధ్య లతో పాటు ఈ ధర్నా లో 1500 ల మంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే బాల వికాస లక్ష్యం**
**-బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి**




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి సూచించారు.ఆదివారం మండలంలోని కట్ర్యాల గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.సామాజిక స్పృహతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు నిఖత్, ఆసుపత్రి పిఆర్వో సుభాష్, పాషా సిస్టర్స్ ప్రసన్న, కృష్ణవేణి, బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, స్వాతి, అనురాధ, చందన, తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ బోనాల్లో పాల్గొన్న విష్ణు వర్ధన్ రెడ్డి

**-ఎమ్మెల్యే ఆదేశాలతో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆదివారం వరంగల్ మహానగరంలో ఎంతో ఘనంగా జరుగుతున్న పోచమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో వేడుకలలో పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి.కాజిపేట బాపూజీ నగర్ బోడగుట్ట, కడిపికొండలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి, వడ్డేపల్లి కట్ట మైసమ్మ బోనాల సందర్భంగా ఎంతో భక్తి శ్రద్దలతో,శివసత్తుల పునకాలతో సాగుతున్న పూజ వేడుకల్లో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సురవరం కృషి అనన్యమైనది

**-ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**వనపర్తి తరంగాలు**

పత్రిక సంపాదకుడిగా, రచయితగా, పండితుడిగా ఉద్యమకారుడుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి జీవితం అనన్యమైనదని... ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎంఎల్ఏ వనపర్తి క్యాంపు కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద ఆహ్లాదకరమైన పార్క్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ పిసిసి డెలిగేట్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొమిడి పెద్దమ్మతల్లి హిల్స్ కాలనీలో సుడిగాలి పర్యటన

**-హిల్స్ కాలనీవాసులకు అండగా ఉంటా**
**-62వ డివిజన్ అభివృద్ధి ఏకైక లక్ష్యం**
**-కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆదివారం కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడిలో పెద్దమ్మ తల్లి హిల్స్ కాలనీలో సుడిగాలి పర్యటన చేసి కాలనీకి సంబంధించిన సమస్యలను తెలుసుకొని అనంతరం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అక్కడికక్కడే వారి సమస్యల గురించి అధికారులతో మాట్లాడి వీలైనంత వేగంగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన జక్కుల రవీందర్ యాదవ్ 62 వ డివిజన్ కార్పొరేటర్ అనంతరం కార్పొరేటర్ కు ఘనంగా సన్మానం చేసిన పెద్దమ్మతల్లి హిల్స్ కాలనీవాసులు... ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ నూతనంగా నిర్మాణమైన కాలనీకి డ్రైనేజీ సిస్టం, వాటర్ పైప్లైన్ సిస్టం, లైటింగ్ సిస్టం, ఏర్పాటు చేస్తామని హిల్స్ కాలనీ వాసులకు అండగా ఉండి ఎల్లవేళలా తోడుంటానని,ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తానని, కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా నా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సమావేశంలో కాలనీవాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి హిల్స్ కాలనీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కాలనీవాసులు, బొందియాల్, రమేష్, కరుణాకర్, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు తరంగాలు**

ఆమనగల్లు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొనుగొంటి అర్జున్ రావు ఆధ్వర్యంలో కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తో కేక్ కటింగ్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పత్యా నాయక్,సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, ఉపాధ్యక్షులు, కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, వెంకటేష్, రమేష్ నాయక్, వెంకటయ్య, కేశవ్, కుమార్ వెంకటరెడ్డి, ఖలీల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో అభివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యేలకు వినతి

**వనపర్తి తరంగాలు**

వనపర్తి పట్టణంలోని ఒకటో వార్డులో వివిధ అభివృద్ధి పనులను చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి ఆదివారం కాంగ్రెస్ నాయకుడు చుక్క రాజు ఆధ్వర్యంలో వార్డ్ యూత్ సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చుక్క రాజు మాట్లాడుతూ వార్డులో సిసి రోడ్డు, కరెంట్ పోల్స్,



డ్రైనేజీ, బైపాస్ రోడ్డు వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వార్డులో అభివృద్ధి పనులను త్వరలో చేపడతామని హామీ ఇచ్చినట్లు చుక్క రాజు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా

**-యువత భవిష్యత్తుకు అండదండ మాదే**
**-యువజన కాంగ్రెస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష బరిలో పుట్టల మహేష్ కుమార్**
**-యువతకు అండగా నిలిచే తనను గెలిపించాలని విజ్ఞప్తి**

బాలానగర్ తరంగాలు

యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని,గత పది సంవత్సరాలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా యువతకు అండా దండగా నిలిచామని ఇప్పుడు కూడా అధికార పార్టీగా యువత ఉజ్వల భవిష్యత్తుకు నూతన నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష బరిలో నిలిచిన బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పుట్టల మహేష్ కుమార్ భరోసానిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ మొదలైందని IYC app లో క్రమ




సంఖ్య 4 వద్ద మి అమూల్య మైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ ప్యానెల్ ద్వారా యువత దేశానిర్దేశం చేసుకొని రాబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తమను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 14 వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల వయసు ఉన్న యువతీ యువకులు ఓటు వేయవచ్చని సూచించారు. తమ ప్యానెల్ గెలిస్తే యువతకు బంగారు భవిష్యత్తును అందిస్తామని అన్నారు. గత పది లలో ఎన్నో కష్టం నష్టాలను అనుభవించామని గుర్తు చేశారు. ఎంతోమంది యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి మార్గాలను అన్వేషించి వారికి ఉపాధి దక్కే విధంగా అదేవిధంగా ఉద్యోగాల రూపకల్పనకు యువజన కాంగ్రెస్ ద్వారా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ సభ్యత్వం ఎలా చేయాలో వివరణాత్మక వీడియోలు మీడియాకు వివరించారు.

## ఘనంగా బి.పి. మండల్ 106వ జయంతి



బాలానగర్ తరంగాలు

బహుజనులకు రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాటం చేసిన సామాజిక న్యాయ సూత్రధారి బి.పి. మండల్ 106వ జయంతి కార్యక్రమాలను బాలానగరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బాలానగర్ మండల బహుజన నాయకులు అరేళ్ళ యాదయ్య తదితరులు మాట్లాడుతూ.. బి పి మండల్ బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, జిల్లా మేజిస్ట్రేట్ గా, జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ గా సేవలందించారన్నారు.దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు మేలు చేసిన మహనీయుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని కేంద్రంలో విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించాలని చైర్మన్ గా ఉన్న మండల్ కమిషన్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇది జాతీయ 2వ బీసీ కమిషన్.మండల్ దేశవ్యాప్తంగా పర్యటించి 1980 డిసెంబర్ 31న 40 సూచనలు చేస్తూ నివేదిక సమర్పించారన్నారు. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు సాధించడమే మండల్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరేళ్ళ యాదయ్య, కుర్వ శ్రీనివాస్, శివ కుమార్, ఆర్ సతీష్, రాఘున, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ కార్యక్రమంలో దోరేపల్లి లక్ష్మీ రవీందర్





జడ్చర్ల తరంగాలు

జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని జీనత్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కరాటి శ్రీను మనుమరాలి పుష్పాలంకరణ కార్యక్రమంలో జడ్చర్ల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనీల్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలు

**-ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నేత అభిమన్యు రెడ్డి**



జడ్చర్ల తరంగాలు

మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకొని వాటిని పాటించాలని, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించడం అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేటలో నిర్వహించిన బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం డాగ్ బంగ్లా దగ్గర ఉన్న బంగారు మైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జడ్చర్ల పట్టణంలో జినత్ ఫంక్షన్ హాలు లో జరిగిన కరాటే శ్రీను మనుమరాలు అప్పగాళ్ల భారత్ కూతురు నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ఉపాధ్యాయురాలు ఎడ్ల సరస్వతి సేవలు ఆదర్శం

**-బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్య రెడ్డి**



జడ్చర్ల తరంగాలు

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవి విరమణ పొందిన ఎడ్ల సరస్వతి సేవలు ఎన్ చిరస్మరణీయమని, విద్యార్థులకు ఎందరికో ఆదర్శప్రాయమని బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఈ మెరకు జడ్చర్ల పట్టణంలో రంగాగార్డెన్ లో ఎస్ జీ టీ ఉపాధ్యాయురాలు ఎడ్ల సరస్వతి పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం ఆయన శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం చేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం బోనాల వేడుకలు

**-బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న దోరేపల్లి లక్ష్మీ రవీందర్**



జడ్చర్ల తరంగాలు

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా బోనాల వేడుకలు నిలుస్తాయని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు జడ్చర్ల మున్సిపల్ పరిది కావేరమ్మ పేట లో శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ బోనాల పండగ ఉత్సవాలల్లో దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మీ రవీందర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు, చంద్ర శేకర్, నరేందర్, విజయ్, శ్రీశైలం, యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**-కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి**
**-శ్రీ కాకతీయ పాఠశాలలో వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి..**
**-ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ**

షాద్ నగర్ తరంగాలు

సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు తమ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని శ్రీ కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి పేర్కొన్నారు. హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. అలాంటి కృష్ణాష్టమిని పలు పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం షాద్నగర్ పట్టణంలోని శ్రీ కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో




బాల బాలికలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో సందడి చేశారు. శ్రీ కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. చిన్నారులు గోపికలు మరియు కృష్ణుని వేషంతో ఎంతో అద్భుతంగా నృత్య ప్రదర్శన చేశారు. భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురు వయ్యాడన్నారని, శ్రీ మహావిష్ణువు దశావతారంలో ఎనిమిదో అవతారంవే శ్రీకృష్ణ అవతారమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పట్టివేత

బోథ్,తరంగాలు

బోథ్ మండలానికి గుట్కా సరఫరా చేస్తున్నారన్న ముందస్తు సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆదివారం కనుగుట్ట గ్రామ సమీపంలో ఇచ్చోడ కు చెందిన షేక్ శాజిద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు బోథ్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా 27,611 రూపాయల విలువగల గుట్కాను స్వాధీనపరచుకొని నిందితున్ని అదుపులోకి తీసుకొని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ పేర్కొన్నారు.

# అక్రమ కట్టడాలపై కాంగ్రెస్ సర్కారు ఉక్కుపాదం..!

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ ఉండ డైరెక్టర్ భుజ్యా నాయక్**
**-కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని కితాబు**



**బాలానగర్ తరంగాలు**
అక్రమ కట్టడాలపై కాంగ్రెస్ ఉక్కు పాదం మోపుతోందని,హైడ్రా పరిధిలో అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టే దిశగా అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం జెట్ స్పీడులో పరుగులు పెడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ ఉండ డైరెక్టర్ భుజ్యా నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని, అందులో భాగంగానే అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతుందని వెల్లడించారు. ఆక్రమణ ఆక్రమణలకు పాల్పడిన ఎంతటి ప్రముఖులైన సరే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో అందరూ సమానమేనని ఈ చర్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయని కొనియాడారు. హైడ్రా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో వరుసగా చేపడుతున్న ఆక్రమ నిర్మాణాల కూల్చేవేతల పట్ల ప్రజలు, బాధితులు, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసలు కురిపిస్తున్నట్లు తెలిపారు. చట్టానికి విరుద్ధంగా హౌస్?ల నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారని, జీం1కు అనుమతులు పొంది జీం2 నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు. గత పాలకుల నిర్ణయాలతో ప్రభుత్వానికి, ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని భుజ్యా నాయక్ గుర్తు చేశారు.

## హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను తొలగింపు హర్షణీయం

**-కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు..**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి**



**బాలానగర్ తరంగాలు**
హైడ్రా పరిధిలో అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టే దిశగా అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం జెట్ స్పీడులో పరుగులు పెడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని, అందులో భాగంగానే అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతుందని వెల్లడించారు. ఆక్రమణలకు పాల్పడిన ఎంతటి ప్రముఖులైన సరే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో అందరూ సమానమేనని ఈ చర్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయని కొనియాడారు. హైడ్రా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో వరుసగా చేపడుతున్న ఆక్రమ నిర్మాణాల కూల్చేవేతల పట్ల ప్రజలు, బాధితులు, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసలు కురిపిస్తున్నట్లు తెలిపారు. చట్టానికి విరుద్ధంగా హౌస్?ల నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారని, జీం1కు అనుమతులు పొంది జీం2 నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు. గత పాలకుల నిర్ణయాలతో ప్రభుత్వానికి, ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని వెంకట్ రెడ్డి గుర్తు చేశారు.

# ముదిరాజు సామాజిక వర్గాన్ని మంత్రివర్గంలోకి తీసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్**
**-నీలం మధు, ఎమ్మెల్యే శ్రీహరి లకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి**




**శంషాబాద్తరంగాలు**
ఆర్థిక, సామాజిక, రాజకీయ వెనుకబాటుకు గురైన ముదిరాజ్ సామాజిక వర్గానికి కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు, లేదా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లలో ఎవరినో ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. జనాభాలో 50 లక్షలకు పైగా ముదిరాజులు ఉన్నప్పటికీ రాజకీయాలలో తగిన ప్రాముఖ్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీలం మధు ముదిరాజ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకోవాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. రాజకీయాలలో చురుకుగా వ్యవహరిస్తూ ముదిరాజుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న నీలం మధు ముదిరాజ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన గుర్తింపు నివ్వాలని అన్నారు. జనాభాలో ముదిరాజులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ మంత్రివర్గంలో ఒకరికి కూడా చోటు లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ముదిరాజులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తే అందరూ కాంగ్రెస్ వెంటనే ఉండి బ్రహ్మరథం పడతారని బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రారంభమైన హనుమాన్ సప్తమి



**బోథ్,తరంగాలు**
బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామంలో ఆదివారం హనుమాన్ ఆలయంలో సప్తమి భజన వేడుక కార్యక్రమాలు గ్రామస్తుల పూజల అనంతరం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భజనసంఘం సభ్యులు తెలుపుతూ ప్రతి సంవత్సరం వారం రోజులపాటు గండ దీపం ఆరకుండా భక్తితో కూడిన భజనలు సంకీర్తనలు ఆధ్యాత్మిక సంబంధించిన పద్యాలతో తబలా తాళాలతో భగవంతుని గూర్చిన భజన పాటలతో ఏక బిగిన ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే భక్తిశ్రద్ధలతో నియమాలను పాటిస్తూ వారం పాటు రామనామ పాటల పద్యాల స్మరణలతో మారు మోగుతూ హనుమాన్ ఆలయంలో భక్తులందరం కలిసి వేడుకగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇలా నిర్వహించడం వల్ల ఆధ్యాత్మికత భావనలు పెంపొందడమే కాకుండా మనసు ప్రశాంతంగా ఉండి మానసిక ప్రశాంతత గొంతు నాభిలో నుండి వచ్చే స్వరాలతో తబలా వాయింపులతో నర నరాల కదలికల వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆట పాటలతో పోచమ్మ కోట మైసమ్మ బోనాలు





**-సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శివసత్తుల విన్యాసాలు**

**బాలానగర్ తరంగాలు**
బాలానగర్ మండల పరిధిలోని నేరళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం నుండి ఆట పాటలతో పోచమ్మ, కోట మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ తెలిపారు. శివసత్తు అమ్మవారి బోనం ఆట పాటలతో అమ్మవారి విన్యాసాలతో బోనాల పండుగను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే కూడా అమ్మవారి బోనంతో గ్రామ కోట మైసమ్మ ఆశీస్సులతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బోనాల వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు కొనసాగిన బోనాల ఉత్సవాల నేపథ్యంలో సంస్కృతి కార్యక్రమాలు, సాంప్రదాయాలు వెల్లివిరిసాయి.



# రుణమాఫీ పై బిఆర్ ఎస్ నేతల అనవసర రాద్ధాంతం


**-డిసిసిబి చైర్మన్ అడ్డిభోజారెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో తరంగాలు**
రుణమాఫీపై రైతులను ఉసి గొలిపి రభస చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లు తూ బాద్నాం చేయాలని చూ స్తున్నారని, లేనిపోని ఆరోపణ లు చేస్తున్నారని డీసీసీబీ చైర్మె న్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాల యం ప్రజాసేవా భవన్లో ఏ ర్పాటు చేసిన మీడియా సమా వేశంలో బీఆర్ఎస్ నేతల అను చిత వ్యాఖ్యల పై ఫైర్ అయ్యా రు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికా రు. రుణమాఫీపై ఆందోళనలు, ధర్నాలు చేస్తూ అనవసర రా ద్ధాంతం చేస్తున్నారని మండిప డ్డారు. ఆనాడు ఎన్నికల సమ యంలో ఇచ్చిన మాట ప్రకార మే తమ కాంగ్రెస్ ప్రభుత్వం రు ణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి పోయిం దని బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అంటూ నిలదీశారు. అయినా మాటకు కట్టుబడి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కు తుందన్నారు. జోగు రామన్న, ఆయన చెంచాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండి పడ్డారు. పార్టీలు మారారంటూ తమపై విమర్శలు చేయడం తగదని, ఆ అర్హత మీకులేదని అన్నారు. తన స్వార్థ ప్రయోజ నాల కోసం ఆనాడు జోగు రామన్న పార్టీలు మారింది నిజంకాదా..? అంటూ ప్రశ్నించా రు. పార్టీ మార్పుపై సిగ్గులేని మాటలు మాట్లాడవద్దని హి తవు పలికారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, మాజీ జడ్పీటీ సీ తుమ్మల వెంకట్ రెడ్డి, బొమ్మ కంటి రమేష్, బూర్ల శంకరయ్య, అల్చేట్టి నాగన్న, ఎం డి రఫీక్, శ్రీలేఖ, ఎం ఎ కయ్యుమ్, యా ల్లా పోతారెడ్డి, భూమయ్య ,ఉగ్గే సంతోష్, దాసరి ఆశన్న తదిత రులు

## గిరిజన బాలిక కుస్రం బేబీ కి గుండెలో రంధ్రం

**-ప్రత్యేక శ్రద్ధ చూపి గుండెకు ఆపరేషన్ చేయించి, మానవ త్వాన్ని చాటుకున్న ఐటీడీఏ పీవో**



**ఆదిలాబాద్ తరంగాలు**
ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ ఆశ్రమ పాఠశాలలోఆరవ తరగ తి చదువుతున్న కుస్రం,బేబీ అనే అమ్మాయి తరచూ అనా రోగ్యంతో బాధపడుతూ ఉండే ది. ఈ నెల గత 13 న రిమ్స్ హాస్పిటల్ అదిలాబాద్ లో టెస్టులు చేయగా, గుండెకు రంధ్రం పడిందని టెస్ట్ రిపోర్ట్ లు రాగా, ఐ టి డి ఎ పి ఓ కుష్బూ గుప్తా, ఐటీడీఏ డిడి జాదవ్ వసంతరావు ప్రత్యేక చొరవ చూపెట్టి అడిషనల్ డిఎంహెచ్ ఓ మేస్త్రం మనోహర్, అమిత్ ఏ టి డి ఓ బోథ్ ప్రత్యేక చొరవ తీసుకొని అమ్మాయిని హైదరా బాదులోని కిమ్స్ హాస్పిటల్ లో చేర్పించి, గత 19న ఆపరేషన్ చేయించారు. ఆ అమ్మాయి గుండె ఆపరేషన్ విజయవం తంగా పూర్తి అయ్యింది.ఐ టి డి ఏ పి ఓ ప్రత్యేక శ్రద్ధతోచొరవతో, ఈ ఆపరేషన్ పూర్తిచేయించా రు. విద్యార్థిని విద్యార్థుల పట్ల వారికున్న శ్రద్ధ, ప్రేమకు నిదర్శ నం గా నిలుస్తుంది. ఈ సంద ర్భంగా ఐటీడీఏ పీవో తీసుకు న్న ప్రత్యేక చొరవ నిర్ణయాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. గిరిజన విద్యార్థుల పట్ల ఐటీడీ ఏ పీవో కు ప్రత్యేక శ్రద్ధ పట్ల జిల్లా గిరిజనులు కృతజ్ఞతలు


# 'నువ్వు నా పని తేలిక చేసేవాడివి'.. ధావన్‌కు రోహిత్ ప్రశంసలు



అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్ భారత్‌కు ఆడిన గొప్ప ఓపెనర్లలో ఒకడు. మైదానంలో తను హుషారుతనంతో సహచరులను నవ్వించే గబ్బర్ అంటే అందరికీ అభిమానమే. అందుకనే అతడి రిటైర్మెంట్ ప్రకటన రాగానే అంతా తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. తాజాగా భారత కెప్టెన్ రోహిత్ శర్మ వెటరన్ ధావన్‌తో తన ప్రత్యేక బంధాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించాడు.'గదులు పంచుకోవడంతో పాటు మైదానంలో జీవితకాల జ్ఞాపకాలను పంచుకున్నాం. అవతలి ఎండ్‌లో ఉండి నువ్వు నా పనిని ప్రతిసారి తేలిక చేసేవాడివి. నువ్వొక అల్టిమేట్ జాట్' అని హిట్‌మ్యాన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.రెండో ఓపెనింగ్ జోడీ ఐసీసీ టోర్నీల హీరోగా పేరొందిన ధావన్ టీమిండియాకు దొరికిన ఓ ఆణిముత్యం. తన దూకుడైన ఆటతో గబ్బర్ విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడుతూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేవాడు. అందుకే భారత జట్టుకు ఆడిన అత్యుత్తమ ఓపెనర్లలో ఒకడిగా ధావన్ పేరు సంపాదించాడు. రోహిత్ శర్మతో కలిసి ఈ లెఫ్ట్ హ్యాండర్ 2013 నుంచి 2022 వరకూ ఇన్నింగ్స్ ఆరంభించాడు. వీళ్లిద్దరూ 115 ఇన్నింగ్స్‌లో 5,148 పరుగులు సాధించారు. దాంతో, టీమిండియా తరఫున అత్యధిక రన్స్ చేసిన రెండో ఓపెనింగ్ జోడీగా రికార్డు నెలకొల్పారు. లెజెండరీ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీలు వీళ్లకంటే ముందున్నారు.మైదానంలో తన సూపర్ ఆటతో అదరగొట్టిన ధావన్ వైవాహిక జీవితంలో మాత్రం ఫ్లాప్ అయ్యాడు. అతడు అయేషా ముఖర్జీను 2012 అక్టోబర్‌లో పెండ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆమెకు మొదటి భర్తతో ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2021లో అయేషా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ధావన్‌తో విడాకుల విషయాన్ని వెల్లడించింది. ఈమధ్యే ఫ్యామిలీ కోర్టు ఇద్దరికీ విడాకులు మంజూరు చేసింది. ప్రస్తుతం అయేషా ఆస్ట్రేలియాలో ఉంటోంది. జొరావర్ కూడా ఆమెతో పాటు అక్కడే ఉంటున్నాడు.

## స్పోర్ట్స్

# అందుకే స్వర్ణం గెలవలేకపోయా.. షూటర్ స్వప్నిల్



పారిస్ ఒలింపిక్స్‌లో కంచు పతకంతో మెరిసిన షూటర్ స్వప్నిల్ కుసాలే పేరు దేశమంతా మార్మోగింది. విశ్వ క్రీడల్లో 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో దేశానికి తొలి పతకం అందించిన స్వప్నిల్.. లాస్ ఏంజిల్స్ పోటీలపై గురి పెట్టాడు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ చేజారడంపై ఈ యువ షూటర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఫిట్‌నెస్ లేకపోవడం వల్లనే తాను పసిడి చేజార్చుకున్నానని అన్నాడు.వచ్చే ఒలింపిక్స్‌లో కచ్చితంగా బంగారు పతకం గెలుస్తానని కుసాలే ధీమా వ్యక్తం చేశాడు. 'శారీరకంగా ఫిట్‌గా లేకపోవడంలో పారిస్‌లో స్వర్ణం కోల్పోయాను. నేను ఆరో స్థానంలో ఉన్నప్పుడు స్క్రీన్ మీదున్న లక్ష్యాన్ని సరిగ్గా గురి చూడలేకపోయాను. టార్గెట్ మీద ఫోకస్ పెట్టాలనుకున్నా. కానీ, ఫిజికల్ ఫిట్‌నెస్ ఇక ఫిట్‌నెస్‌పై నేను మరింత దృష్టి సారిస్తాను. వచ్చే ఒలింపిక్స్‌లో కచ్చితంగా గోల్డ్ మెడల్ కలను నిజం చేసుకుంటాను' అని కుసాలే తెలిపాడు.అంతేకాదు తనకు స్పోర్ట్స్ అసోసియేషన్ ఇండియా, టార్గెట్ ఒలింపిక్ పోడియం అధికారులు తనకు ఆర్థికంగా అండగా నిలిచారని అన్నాడు. స్వదేశం వచ్చాక ప్రధాని నరేంద్ర మోడీతో సంభాషణ గురించి కూడా కుసాలే చెప్పాడు. 'ఒలింపిక్స్‌లో పతకం సాధించినందుకు ప్రధాని నన్ను అభినందించారు. దేశానికి పతకం అందించిన క్షణం ఎంతో గర్వకారణం అని మోడీ నాతో అన్నారు' అని కుసాలే వెల్లడించాడు.

# రావల్పిండిలో అద్భుతం.. చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్



బంగ్లాదేశ్ జట్టు చరిత్ర సృష్టించింది. నజ్ముల్ హుసేన్ శాంటో సేన పాకిస్థాం□పై టెస్టుల్లో తొలి విజయం నమోదు చేసింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన రావల్పిండి టెస్టులో బంగ్లా 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ముష్ఫికర్ రహీమ్(191) సూపర్ సెంచరీకి.. మెహిదీ హసన్ మిరాజ్(77, 4/21) ఆల్‌రౌండ్ షో తోడవ్వడంతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టిన పాక్ రెండో ఇన్నింగ్స్‌లో 140 రన్స్‌కే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేధించిన పర్యాటక జట్టు పాకిస్థాన్ గడ్డపై మరే జట్టుకు సాధ్యంకాని రికార్డును సొంతం చేసుకుంది.ఒకదశలో డ్రా దిశగా సాగిన రావల్పిండి టెస్టులో బంగ్లాదేశ్ అసమాన పోరాటం కనబరిచింది. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన బంగ్లా.. అనంతరం పాకిస్థాన్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. దాంతో, డ్రా చేసుకునే అవకాశం ఉన్నాసరే పాక్ ఆటగాళ్లు కనీస పోరాటం చేయలేకపోవడంతో బంగ్లాకు చిరస్మరణీయ విజయం సాధ్యమైంది.


**-రిజ్వాన్, షకీల్ శతక గర్జన**

తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ బ్యాటర్లు బంగ్లా బౌలర్లను ఉతికేశారు. మహ్మద్ రిజ్వాన్(171), సాద్ షకీల్(141)లు సెంచరీలతో చెలరేగడంతో పాకిస్థాన్ 448/6 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అయితే.. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన బంగ్లా బ్యాటర్లు పట్టుదలగా ఆడారు. ఓపెనర్ షాద్మన్ ఇస్లాం(93), మొమినుల్ హక్(50) హాఫ్ సెంచరీలతో పునాది వేయగా.. సీనియర్ ఆటగాడు ముష్ఫికర్ రహీం(191: 341 బంతుల్లో 22 ఫోర్లు, ఒక సిక్సర్) శతకంతో విజృంభించాడు. లిట్టన్ దాస్(56), మెహిదీ హసన్ మిరాజ్(77)లతో కలిసి రహీమ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దాంతో, నాలుగోరోజు బంగ్లా 565 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు బ్యాటర్లు తేలిపోయారు. రిజ్వాన్ ఒక్కడే అర్ధ శతకంతో పోరాడినా మిగతావాళ్ల నుంచి సహకారం అందలేదు. మెహిదీ హసన్ మిరాజ్(4/21), షకీబుల్ హసన్(3/44)లు చెలరేగడంతో పాక్ 146 పరుగులకే ఆలౌటయ్యింది. ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని బంగ్లా దేశ్ అలవోకగా ఛేధించింది. ఓపెనర్లు జకీర్ హసన్(15 నాటౌట్), షద్మాన్ ఇస్లాం(9)లు మెరుపు బ్యాటింగ్‌తో బంగ్లాకు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు.

## బిజినెస్

# కస్టమర్లను ఆకట్టుకోవడానికి.. జియో ఐదు ప్లాన్లు

### -రూ.199 నుంచి రూ.299 వరకు




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడానికి మరో కొన్ని చౌకైన ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల ప్లాన్ల ధరలను 30 శాతం వరకు పెంచడంతో కస్టమర్లు ఇతర నెట్‌వర్క్‌లను ఎంచుకోనుండటంతో వీరిని లక్ష్యంగా చేసుకొని ఐదు చౌకైన ప్లాన్లను ప్రవేశపెట్టింది. 18 రోజుల నుంచి 28 రోజుల కాలపరిమితితో రూ.200 ప్రారంభ చార్జీతో వీటిని తీసుకొచ్చింది. ఈ అన్నిరకాల ప్లాన్లలో అన్‌లిమిటెడ్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లతోపాటు జియోటీవీ, జియో సినిమా, జియో క్లౌడ్‌ను ఉచితంగా సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చును. వీటి వివరాలు..

**జియో అత్యంత చౌకైన ఐదు ప్లాన్ల వివరాలు..**

రూ.199 ప్లాన్ కాలపరిమితి 18 రోజులు డాటా 27 జీబీ(రోజుకు 1.5 జీబీ)
రూ.209 ప్లాన్ వివరాలు కాలపరిమితి 22 రోజులు రోజుకు జీబీ డాటా చొప్పున
రూ.239 ప్లాన్ వివరాలు కాలపరిమితి 22 రోజులు 33 జీబీల డాటా(రోజుకు 1.5 జీబీ)
రూ.249 ప్లాన్ వివరాలు కాలపరిమితి 28 రోజులు 28 జీబీల డాటా(రోజుకు 1 జీబీ)
రూ.299 ప్లాన్ వివరాలు కాలపరిమితి 28 రోజులు 42 జీబీల డాటా(రోజుకు 1.5 జీబీ)

# రిలయన్స్.. టీసీఎస్ సహా 9 సంస్థల ఎం-క్యాప్ రూ.95,522 కోట్లు వృద్ధి..




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.95,522.81 కోట్లు పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, హెచ్‌యూఎల్ భారీగా లబ్ధి పొందాయి. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ గతవారం 33.02 పాయింట్ల వృద్ధితో 81.086.21 పాయింట్ల వద్ద ముగిసింది. గతవారం బీఎస్ఈ సెన్సెక్స్ 649.37 పాయింట్లు లాభ పడింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.29,634.27 వద్ద పెరిగి రూ.20,29,710.68 కోట్లకు చేరుకున్నది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.17,167.83 కోట్లు పుంజుకుని రూ.16,15,114.27 కోట్ల వద్ద నిలిచింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.15,225.36 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.12,268.39 కోట్లు పెరిగి రూ.8,57,392.26 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.11,524.92 కోట్లు పతనమై 8,47,640.11 కోట్ల వద్ద స్థిరపడింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ 3,695.14 కోట్లు పెరిగి 6,32,364.26 కోట్లకు చేరుకున్నది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.2,498.89 కోట్లు వృద్ధి చెంది రూ.7,27,578.99 కోట్ల వద్ద ముగిసింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.1,992.37 కోట్లు పెరిగి రూ.6,71,050.63 కోట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.1,245.64 కోట్లు పెరిగి రూ.7,73,269.13 కోట్ల వద్ద ముగిసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,835.34 కోట్ల నష్టంతో రూ.12,38,606.19 కోట్ల వద్ద ముగిసింది. గత వారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.

# వచ్చే ఏడాదిలోగా మారుతి నుంచి ఐదు కార్లు



కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ స్పీడ్ పెంచింది. ఇప్పటికే పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న సంస్థ..వచ్చే ఏడాది కాలంలో మరో ఐదు మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ కార్లు రూ.10 లక్షల లోపు ఉండవచ్చునని అంచనా. వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఎనిమిది సరికొత్త మాడళ్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించిన సంస్థ..వచ్చే ఏడాదిలోగానే దీంట్లో సగం అందుబాటులోకి తీసుకురాబోతుండటం విశేషం. దీంతోపాటు ఉత్పత్తి, ఎగుమతులను సైతం పెంచుకోవడానికి ప్రణాళికలను వేగవంతం చేస్తున్నది. వచ్చే ఏడాదిలోగా విడుదల చేయనున్న కార్లలతో పెట్రోల్, సీఎన్‌జీ, హైబ్రిడ్ మాడళ్లు ఉన్నాయి. విడుదల చేయనున్న మాడళ్ల వివరాలు.

**సరికొత్త డిజైర్**

ఈ ఏడాది పండుగ సీజన్ నాటికి నయా డిజైర్ కారును అందుబాటులోకి తీసుకురాబోతున్నది. డిజైనింగ్, ఫీచర్స్, ప్లాట్‌ఫాం, ఇంజిన్ అన్ని రకాలు నూతన స్విఫ్ట్ మాడల్‌గానే ఉండనున్నాయి. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో తయారుకానున్న ఈ మాడల్ అధిక మైలేజీ ఇవ్వనున్నది.

**తొలి ఈవీ కారు**

వచ్చే రెండు నుంచి మూడేండ్లలో తన తొలి ఈవీ కారును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది మారుతి. 3.4 మీటర్ల పొడువు కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 230 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నదని అంచనా. ఈ కారు 2026-27 వరకు అందుబాటులోకి రానున్నది.

**నయా బాలెనో**

నయా బాలెనో అందుబాటులోకి తీసుకురాబోతున్నది సంస్థ. 1.2 లీటర్, 3- సిలిండర్ పెట్రోల్ ఇంజిన్, హైబ్రిడ్ టెక్నాలజీతో రూపొందించిన ఈ మాడల్ లీటర్‌కు 35 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. 2026లో ఈ మాడల్‌ను తీసుకొచ్చే ఉద్దేశంలో సంస్థ ఉన్నది.

## హాట్ ఫోజులతో అనసూయ లేటెస్ట్ పిక్స్ వైరల్



అనసూయ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకం చెప్పాల్సిన పని లేదు.. సోషల్ మీడియా లో నిత్యం హాట్ ఫోజులతో అందరిని ఆకట్టుకుంటుంది. బుల్లితెరకు దూరమై వెండి తెరపై నటిస్తూ అలరిస్తుంది. 20 ఏళ్ల కింద వచ్చిన ఎన్టీఆర్ నాగ సినిమా సమయంలోనే సిల్వర్ స్క్రీన్ పై కనిపించింది అనసూయ.తర్వాత కొన్నేళ్లకు న్యూస్ ప్రజెంటర్ మారి ఆ తర్వాత జబర్దస్త్ కామెడీ షో లో యాంకర్‌గా చేసి మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది అనసూయ.తర్వాత నెమ్మది గా సినిమాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తోంది అనసూయ. అనసూయ తన ఫ్యామిలీ తో కలిసి వెళ్లిన ట్రిప్ కు సంబంధించిన ఫోటోలను, వీడియోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకుంటుంది.అనసూయ వెండితెరపై వరుస ఆఫర్లతో బిజీగా ఉండటం తో బుల్లి తెరకు బై చెప్పి చెప్పేసింది. ఈ జబర్దస్త్ భామ కాల్ షీట్స్ కోసం దర్శకనిర్మాతలు క్యూ కడుతున్నారు. 5వరుస సినిమాలతో అందరిని అలరిస్తోంది అనసూయ భరద్వాజ్. ప్రస్తుతం అల్లు అర్జున 'పుష్ప2 ది రూల్' లో నటిస్తోంది.






## కన్నప్పలో మంచు విష్ణు కొడుకు.. అవ్రామ్ డెబ్యూ లుక్ రిలీజ్ టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు లీడ్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం కన్నప్ప . బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.కాగా శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సోమవారం (ఆగస్టు 26) కన్నప్ప నుంచి ఆసక్తికర అప్‌డేట్ షేర్ చేయబోతున్నారు మేకర్స్. ఈ చిత్రంతో మంచు విష్ణు కుమారుడు అవ్రామ్ సిల్వర్ స్క్రీన్ డెబ్యూ ఇవ్వబోతున్నాడు. కృష్ణాష్టమి సందర్భంగా అవ్రామ్ లుక్ విడుదల చేనున్నారు మేకర్స్. ఇంతకీ అవ్రామ్ ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.ఇప్పటికే విడుదల చేసిన కన్నప్ప టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ కన్నప్పలో శివుడిగా కనిపించబోతున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.

## ఆల్ టైమ్ రికార్డు దిశగా గబ్బర్ సింగ్ రీరిలీజ్..

### పవన్ కల్యాణ్ అభిమానులకు పండగే..!



సెప్టెంబర్ 2న టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ బర్త్ డేను ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు. బర్త్ డే ట్రీట్‌గా మూవీ లవర్స్ కోసం సెప్టెంబర్ 1న గబ్బర్ సింగ్ 4k రీరిలీజ్ చేస్తున్నారని తెలిసిందే. లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్‌కు గబ్బర్ సింగ్ రూపంలో గ్రాండ్ సక్సెస్ అందించాడు హరీష్ శంకర్.దబాంగ్‌కు రీమేక్‌గా బండ్ల గణేశ్ నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను కొల్లగొట్టింది. గబ్బర్ సింగ్ రీరిలీజ్ టైంలో కూడా సేమ్ మేనియాను కొనసాగిస్తోంది. ఈ చిత్రంలో నార్త్ అమెరికాలో 100o లొకేషన్లకుపైగా విడుదలకు ప్లాన్ చేస్తున్నారని.. సెప్టెంబర్ 1న యూఎస్ఏ, కెనడాలో హాలీడే కావడం వల్ల ఓపెనింగ్ డేన రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టడం ఖాయమని ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది యూఎస్ఏలో గబ్బర్ సింగ్ అడ్వాన్స్ బుకింగ్స్ షురూ అయ్యాయి. ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం రీరిలీజ్ సినిమాల్లో ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన తెలుగు సినిమాగా చోటు సంపాదించే దిశగా ముందుకెళ్తోంది. గబ్బర్ సింగ్ ఇటీవలే చిరంజీవి ఇంద్ర రీలిజ్ ట్రెండ్‌ను అధిగమిస్తుండటం విశేషం. గబ్బర్ సింగ్ ఇప్పటివరకు నార్త్ అమెరికాలో 55 స్క్రీన్లలో రూ.12,57,178.50 లక్షలు సేల్స్ నమోదు చేసింది.గబ్బర్ సింగ్‌లో శృతి హాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. బ్రహ్మానందం, కోట శ్రీనివాస రావు, అభిమన్యు సింగ్ కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ అదిరిపోయే ఆల్బమ్ అందించాడు






## ఓటీటీలోకి నిహారిక సూపర్ హిట్ సినిమా.. కమిటీ కుర్రోళ్లు స్ట్రీమింగ్ ఎప్పుడు, ఎక్కడంటే?

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా మారి నిర్మించిన సినిమా కమిటీ కుర్రోళ్లు. మొత్తం 11 మంది కొత్త కుర్రాళ్లు ఈ సినిమాలో హీరోలుగా నటించడం విశేషం. అలాగే నలుగురు కొత్త అమ్మాయిలు కొత్తగా టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. యదు వంశీ తెరకెక్కించిన ఈ ఫీల్ గుడ్ సినిమా ఆగస్టు 09న గ్రాండ్ గా రిలీజైంది. మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. పల్లెటూరిలో జరిగే ఓ జాతర, ఎన్నికలను నేపథ్యంగా తీసుకుని కమిటీ కుర్రోళ్లు సినిమాను తెరకెక్కించారు. 1990ల జ్ఞాపకాలను గుర్తుచేయడం, స్నేహితుల మధ్య బంధం, గోదావరి పల్లెల వాతావరణాన్ని కళ్లకు కట్టేలా చూపించడంతో కమిటీ కుర్రోళ్లు థియేటర్లకు ఆడియెన్స్ బ్రహ్మరథం పట్టారు. లో బడ్జెట్ మూవీగా తెరకెక్కిన ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.15.6 కోట్ల కలెక్షన్లు వచ్చాయి. మిస్టర్ బచ్చన్, ఇస్మార్ట్ శంకర్ వంటి బడా హీరోల చిత్రాలు రిలీజైనప్పటికీ కమిటీ కుర్రోళ్ళు సినిమా థియేటర్లలో ఇంకా జోరు చూపిస్తోంది. తాజాగా ఈ సూపర్ హిట్ సినిమా ఓటీటీ పార్ట్‌నర్ ఫిక్స్ అయినట్లు సమాచారం. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా నిహారిక సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ రెండో వారంలో కమిటీ కుర్రోళ్లు సినిమా ఆహాలోకి అడుగు పెట్టవచ్చని సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించి ఒక అధికారిక ప్రకటన వెలువడనుందట.కాగా కమిటీ కుర్రోళ్ళు సినిమాను తీసుకునేందుకు ముందుగా ఏ ఓటీటీ ప్లాట్?ఫామ్ ముందుకు రాలేదట. ఈ మూవీ సక్సెస్ ఈవెంట్?లో నిర్మాత నిహారిక కొణిదెల స్వయంగా ఈ విషయాన్ని చెప్పారు. అయితే మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ రావడం, భారీగా కలెక్షన్లు రావడంతో ఓటీటీ హక్కులకు డిమాండ్ డబుల్ అయిందని నిహారిక చెప్పుకొచ్చింది. ఈ మూవీలో సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ప్రసాద్ బెహరా, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, మణికంఠ పరసు, లోకేశ్ కుమార్ పరిమి, శ్యామ్ కల్యాణ్, అక్షయ్ శ్రీనివాస్, టీనా శ్రావ్య, శివకుమార్, తేజస్వి రావ్, విశిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. మెగాస్టార్ చిరంజీవి, మహేశ్ బాబు, రామ్ చరణ్, దర్శక ధీరుడు రాజమౌళి, న్యాచురల్ స్టార్ నాని తదితరులు ఈ సినిమాను చూసి ప్రశంసల వర్షం కురిపించారు.

## ఓటీటీలోకి వచ్చేసిన బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ 'ముంజ్యా'



బాలీవుడ్ నటి శార్వారీ వాఘ్, అజయ్ వర్మ ప్రధాన పాత్రలలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'ముంజ్యా'. ఆదిత్య చోప్రా ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందించిన స్పై యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి రూ.100 కోట్ల కలెక్షన్లు సాధించడమే కాకుండా మంచి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించాడు.అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బిట్టు (అభయ్ వర్మ) తనకు నచ్చనట్లు బ్రతుకుదాం అనుకుంటాడు. అయితే బిట్టు తల్లి పమ్మి (మోనా సింగ్)కి అతిజాగ్రత్త ఎక్కువ. అందుకే బిట్టును తనకు నచ్చినట్టుగా బ్రతకనివ్వదు. కానీ బిట్టు మాత్రం స్వేచ్ఛగా ఉండాలని కలలు కంటుంటాడు. బిట్టు, పమ్మి కలిసి తమ ఊరిలో ఒక పెళ్లి కోసం వెళ్తారు. అదే సమయంలో ఎంతోకాలంగా తన కోరికను తీర్చుకోవడానికి ఎదురుచూస్తున్న ముంజ్య అనే ఒక పిల్ల దెయ్యం.. బిట్టు వెంటపడుతుంది. తనకు మాత్రమే కనిపిస్తూ తనను టార్చర్ చేస్తుంటుంది. అయితే అసలు ముంజ్య ఎవరు. బిట్టు వెనక మాత్రమే ఎందుకు పడుతుంది. అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com